ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 18.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు.
2. ఏ విమానంలోనైనా కనీసం 60 శాతం సీట్లను ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా ప్రయాణికులకు కేటాయించాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమానయాన సంస్థలకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది.
3. గిరిజన సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్ 2026' ఈరోజు ఢిల్లీలో ప్రారంభం కానుంది.
4. ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు, వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**RS-FAREWELL**

ఈరోజు రాజ్యసభలో 20 రాష్ట్రాలకు చెందిన 59 మంది సభ్యులు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. వీరిలో 9 మంది మహిళా సభ్యులు కూడా ఉన్నారు. పదవీ విరమణ చేస్తున్న సభ్యులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ వీడ్కోలు సమయం సభను భావోద్వేగంలో ముంచివేస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న వారిలో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ కూడా ఉన్నారు. ఆయన సభను నడిపించడంలో అందరి విశ్వాసాన్ని చూరగొన్నారని, సుదీర్ఘకాలం తన

బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని ప్రశంసించారు.

**S/B- PM MODI**

NSD

## MOCA DIRECTIONS DGCA

ప్రయాణికుల సౌకర్యార్థం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డైరెక్టరేట్ జనరల్ - DGCA నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఏ విమానంలోనైనా కనీసం 60 శాతం సీట్లను ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా ప్రయాణికులకు కేటాయించాలని తెలిపింది. ఒకే PNR పై ప్రయాణించే వారికి వీలైనంత వరకు పక్కపక్క సీట్లనే కేటాయించాలని ఆదేశించింది. క్రీడా పరికరాలు, సంగీత వాయిద్యాలను విమానాల్లో తీసుకెళ్లే విషయంలో ఎయిర్‌లైన్స్ స్పష్టమైన, ప్రయాణికులకు ఇబ్బంది కలగని రీతిలో విధానాలను రూపొందించాలని సూచించింది. పెంపుడు జంతువులను తీసుకెళ్లడంపై విమానయాన సంస్థలు పారదర్శకమైన విధానాలను ప్రకటించాలని పేర్కొంది. విమానాల ఆలస్యం, రద్దు లేదా బోర్డింగ్ నిరాకరించబడిన సందర్భాల్లో ప్రయాణికుల హక్కులను విమానయాన సంస్థల వెబ్‌సైట్లు, మొబైల్ యాప్లు, ఎయిర్‌పోర్ట్ కౌంటర్లలో స్పష్టంగా ప్రదర్శించాలి. ప్రయాణికులకు వారి హక్కుల గురించి సులభంగా అర్థమయ్యేలా ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని అందించాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

NSD

### LS - CONSUMER

ఈ-కామర్స్ రంగంలో వినియోగదారులను మోసం చేస్తున్న సంస్థలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. లోక్‌సభలో ఈరోజు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ... బాధితులకు ఇప్పటివరకు 1,440 కోట్ల రూపాయల రీఫండ్ ఇప్పించామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలకు దాదాపు వెయ్యి నోటీసులు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

NSD

## INDIA-SRI LANKA - ENERGY PROJECT

శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని పవన విద్యుత్ ప్రాజెక్టులను అనుసంధానించే కీలకమైన పవర్ ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణానికి సంబంధించి భారత-శ్రీలంక సంయుక్త ప్రాజెక్ట్ కు శ్రీలంక

ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2.27 బిలియన్ శ్రీలంక కరెన్సీ అంచనా వ్యయంతో 28 కిలో మీటర్ల పొడవైన, 220 KV డబుల్-సర్క్యూట్ ట్రాన్స్ మిషన్ లైన్‌ను నిర్మిస్తారు. మన్నార్ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌కు సమర్థవంతంగా అనుసంధానించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం.

NSD

**JAISWAL- IRELAND NATIONAL DAY**

ఐర్లాండ్ జాతీయ దినోత్సవ వేడుకలలో భారత ప్రభుత్వం తరపున విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శి సిబి జార్జ్ ప్రాతినిధ్యం వహించారు. భారత్, ఐర్లాండ్ దేశాల మధ్య ఉన్న చిరకాల భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. పరస్పర ప్రయోజనం ఉన్న అన్ని రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వివరాలను సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు.

NSD

## BHARAT TRIBES FEST

గిరిజన సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్ 2026' ఈరోజు ఢిల్లీలో ప్రారంభం కానుంది. ఈ ఉత్సవాన్ని ట్రైబల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (TRIFED) సుందర్ నర్సరీలో నిర్వహిస్తోంది. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం దీనిని ప్రారంభిస్తారు. ఈ పండుగ ఈరోజు నుండి 30వ తేదీ వరకు జరుగుతుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 78 వన్ ధన్ వికాస్ కేంద్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 200కు పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 300 మందికి పైగా గిరిజన కళాకారులు పాల్గొని తమ కళాఖండాలను ప్రదర్శిస్తారు.

NSD

## INDORE - FIRE INCIDENT

మధ్యప్రదేశ్, ఇండోర్‌లో ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ఏడుగురు మరణించారు. తిలక్ నగర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ కార్ ఛార్జింగ్ పెడుతుండగా జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల - గ్యాస్ సిలిండర్ల పేలుడుకు దారి తీసింది. దీంతో ఒకే కుటుంబానికి చెందిన

ఏడుగురు మరణించారు. ఈ ఘటనపై విచారణకు కమిటీని వేసినట్లు రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గియా వెల్లడించారు.

NSD

## PIB FACT CHECK

యూత్ ఖేలో ఇండియా ఫెడరేషన్ అనే పేరుతో చలామణి అవుతున్న సంస్థ భారీ మోసాన్ని కేంద్ర ప్రభుత్వం బట్టబయలు చేసింది. యూత్ ఖేలో ఇండియా ఫెడరేషన్ అనే సంస్థకు ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం లేదని PIB ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. థాయిలాండ్ అంతర్జాతీయ క్రీడల పేరుతో క్రీడాకారుల నుండి 825 డాలర్లు వసూలు చేస్తున్న ఈ సంస్థ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించింది. క్రీడాకారులెవరూ ఇటువంటి నకిలీ సంస్థలకు ఫీజులు చెల్లించవద్దని ప్రభుత్వం హెచ్చరించింది.

NSD

## IMD - WEATHER

ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, వడగండ్ల వాన కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, కేరళ రాష్ట్రాల్లో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. కర్ణాటక తీరప్రాంతం, కొంకణ్, గోవా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, రాజస్థాన్ ప్రాంతాల్లో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

NSD

## IRAN---LARIJANI-KILLING

ఇజ్రాయెల్ జరిపిన దాడిలో తమ జాతీయ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ, బాసిజ్ బలగాల అధినేత ఘోలాం రెజా సోలేమాని మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న యుద్ధంలో లారిజానీ అత్యంత కీలకమైన వ్యక్తి. ఆయన దివంగత నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుమారుడు మోజ్తబాకు అత్యంత సన్నిహితుడు. ఇరాన్

నాయకత్వాన్ని బలహీనపరిచే లక్ష్యంతో ఇద్దరు అగ్రశ్రేణి భద్రతా అధికారులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన కొద్ది గంటలకే ఇరాన్ ఈ విషయాన్ని ధృవీకరించింది. టెహ్రాన్ తూర్పున ఉన్న పర్దిస్ జిల్లాలోని తన కుమార్తె నివాసంలో ఉన్న సమయంలో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు లారిజానీని లక్ష్యంగా చేసుకున్నాయని ఇరాన్ వార్తా సంస్థ 'ఫార్స్' వెల్లడించింది.

NSD

**SUDHA : PAWAN DPP 18.03.2026**
**RS-FAREWELL (EARLY)**

Rajya Sabha today bid farewell to 59 members from 20 states including 9 women members. Speaking during the farewell, Prime Minister Narendra Modi said that their contribution to parliamentary democracy will always be remembered. He said that in politics there is never a full stop, as their experience and contribution to the nation will always remain relevant and valuable. He said the retiring members have made immense contributions to the House. PM Modi said this is an occasion that every two years immerses the Members in emotional moments in this House. He said when such an occasion comes, the respect is expressed towards the colleagues who are moving forward for a special purpose. Mentioning Deputy chairman Harivansh who is also retiring Mr Modi said he had the opportunity to discharge his responsibilities in this House for a long time. The Prime Minister said Mr Harivansh has always tried to win the confidence of everyone while conducting the proceedings of the House.

**(S/B- PM MODI)**
**<><><>SANJEEV/ANUPAM/1148 HRS**

**SUDHA DP-I 18.03.2026**
**MOCA DIRECTIONS DGCA**

Ministry of Civil Aviation has issued directions through the Directorate General of Civil Aviation to strengthen passenger convenience, transparency and uniformity of practices across airlines. The directions include allocation of minimum 60 per cent of seats on any flight free of charge to ensure fair access. It also directed that passengers travelling on the same PNR must be seated together, preferably in adjacent seats. The Ministry said that carriage of sports equipment and musical instruments should be facilitated in a

transparent and passenger-friendly manner. It added that the Airlines shall also bring out clear, transparent policies for carriage of pets. Meanwhile strict adherence to passenger rights framework, particularly in cases of delays, cancellations and denied boarding has also been directed by the government. The Ministry also called for prominent display of passenger rights across airline websites, mobile applications, booking platforms, and airport counters. It further directed the airlines to ensure clear communication of passenger entitlements in regional languages for wider accessibility and awareness.

**<><>BHANU/SAMARTH/0959 HRS**

**SUDHA : PAWAN DPP 18.03.2026**

**LS - CONSUMER**

The Central Consumer Protection Authority, CCPA has taken action against several entities for violations of consumer rights and unfair trade practices in the e-commerce sector. In reply to supplementaries in the Lok Sabha today, Union Minister for Consumer Affairs, Pralhad Joshi, said that 997 notices have been issued by the Legal Metrology Department since 2020 to such e - commerce platforms for adopting unfair practices. He added that following the action by the CCPA, several e-commerce entities have strengthened their grievance redressal mechanisms. The Minister said, so far, refunds amounting to one thousand 440 crore rupees have been facilitated to the aggrieved consumers, which is one of the biggest achievements of the Department of Consumer Affairs in recent years.

**(S/B- PRALHAD JOSHI)**

**<><><>DIPENDRA/ANAND/1150 HRS**

**SUDHA : PAWAN DP-II 18.03.2026**

**INDIA-SRI LANKA - ENERGY PROJECT**

Sri Lanka has approved an Indian-Sri Lankan joint venture to build a key power transmission link connecting wind energy projects in the island's northern region. Cabinet spokesperson and Minister Nalinda Jayatissa said the government had cleared the award of a tender to Intend which is a Joint Venture of Jyoti Structure Limited from India and Hayleys Fentons Limited of Sri Lanka. The contract, valued at 2.27 billion Sri Lankan rupees (excluding taxes), covers the construction of a 28-kilometre, 220 KV double-circuit transmission line linking the Mannar grid substation to the Mullikulam grid substation. The project forms part of the Mullikulam Wind Power

Transmission initiative aimed at strengthening evacuation of renewable energy generated in the Mannar region. According to the Minister, five bids were received, with the joint venture selected as the lowest responsive bidder after technical and financial evaluation.

**<><><>AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1016 HRS**

**SUDHA DP-I 18-03-2026**

**JAISWAL- IRELAND NATIONAL DAY**

Secretary (West), Sibi George today represented India at the National Day celebrations of Ireland. In a social media post, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that Mr George reaffirmed the commitment to longstanding India-Ireland partnership and further strengthening cooperation in all areas of mutual interest.

**<><>BHANU/ISHANI/1043HRS**

**SHUKLA MP-I 18.03.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for for thunderstorm accompanied with hailstorm over Chhattisgarh, Himachal Pradesh and Vidarbha for today. IMD has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Himachal Pradesh, Uttarakhand, Chhattisgarh, Madhya Pradesh, Gujarat, Maharashtra and Interior Karnataka for today. Similar conditions will prevail over Jammu and Kashmir and Ladakh, Jharkhand, Bihar, Andhra Pradesh, Kerala, Mahe, Odisha, Telangana, West Bengal and Sikkim today. The weather agency further predicted thunderstorms accompanied by lightning over Coastal Karnataka, Konkan, Goa, and Tamil Nadu, Puducherry, Karaikal and Rajasthan till tomorrow.

**ISHANI/0736**

**SUDHA : PAWAN DP-I 18.03.2026**

**INDORE - FIRE INCIDENT**

A tragic fire incident in Indore’s Tilak Nagar police station area early this morning claimed seven lives. The incident occurred near Bengali Square, where a massive fire broke out in a three-storey house around 4 AM. According to initial reports, the fire started after a short circuit in an electric car that was being charged outside the house, leading to a blast. The flames quickly intensified, and four LPG cylinders kept inside the house exploded one after another, causing a portion of the building to collapse.Seven members of

the family,lost their lives and three others have been critically injured. State Cabinet Minister Kailash Vijayvargiya, who visited the spot, expressed deep grief and announced that an expert committee will be formed to investigate the incident. He also stated that a new SOP for EV charging will be issued soon to prevent such tragedies.

**(S/B- STATE CABINET MINISTER KAILASH VIJAYVARGIYA IN GNR MAIL)**

**<><><>VIPIN MIHSRA/BHOPAL/MAIL/1027 HRS**

**SUDHA DP-I 18.03.2026**

**PIB FACT CHECK**

The government has busted an organisation operating under the name Youth Khelo India Federation and is claiming affiliation with the government and the Indian Olympic Association. The organisation is requesting an entry fee of 825 US dollars from each athlete for participating in the International Games 2026 Thailand. In a social media post, the Fact Check Unit of the Press Information Bureau said that the organisation is neither recognised nor affiliated with the with government or its associated bodies. It added that the Sports Authority of India does not authorise any private entity to collect participation fees from athletes for international events in this manner. Citizens have been urged to report any suspicious mail, news, video, or image related to the Central Government, at 91-8799711259 on WhatsApp or through email at factcheck@pib.gov.in.

**<><>BHANU/1153**